## సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా రామడుగు లక్ష్మణ్ కు ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్:** రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశనికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది, సిపిఐ జిల్లా కార్యదర్శి గా రెండోసారి ఎన్నికైన సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, పట్టణ సమితి, ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజాసంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యలకు పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక సమస్యలను పరిష్కారము చేయాలని రవీంద్రఖని రైల్వే స్టేషన్ ల ఎక్స్



ప్రెస్ రైలు ఆపాలని మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ మీద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, నక్క వెంకటస్వామి, వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, మామిడి గోపీమహిళ, సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ, సిపిఐ పార్టీ నాయకులు మదాసు శంకర్, పొలవేని చెందెర్, పందుల భూమయ్య, మారపెల్లి రవి, మద్దెలా శంకర్, ముతుకుల రాజు, బోయపోతుల కొమురయ్య,కారుకూరి రాయలింగు పాతర్ల రాములు, చీర్ల ముకుందు, ఎండీ హుస్సేన్, ముకుంద్ రెడ్డి, గురవయ్య జంగపెల్లి, సత్తన్న, గంగాధరి, మల్లయ్య, చిరంజీవి, బత్తుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ మంచిర్యాలలోనే కొనసాగించాలి

**నస్పూర్, జూన్ 28, సూర్యా మేజర్ న్యూస్:** 2023-24 సం"అకాడమిక్లో మంచిర్యాల జిల్లాకు కేటాయించిన జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. దీనిని మంచిర్యాల జిల్లాలోనే కొనసాగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి నస్పూర్ లోని జిల్లా కార్యాలయంలో శనివారం వినతి పత్రం



బిజెపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిల్ల మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ అద్వార్యంలో ఇవ్వటం జరిగినది. గత ప్రభుత్వం 2023 - 24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట వ్యాప్తంగా 33 నూతన బీసీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో భాగంగా మన జిల్లా మంచిర్యాలకు ఒక రెసిడెన్షియల్ బీసీ డిగ్రీ కాలేజ్ ని 2023-24 సం"అకాడమిక్లో కేటాయించడం జరిగింది. కానీ దాన్ని గత రెండు సం. గా నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. దీంతో ఇక్కడి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు రెసిడెన్షియల్ డిగ్రీ విద్య అందని ద్రాక్షలా మారింది. అలాగే కొందరు మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు వేయప్రాయాసాలకు ఓర్చి 150 కిలో మీటర్ల దూరంకి వెళ్లి అనేక ఇబ్బందులకు గురియావుతున్నారు. బిసి విధ్యార్తులకు తీవ్రమైన అన్యాయం, నష్టం జరుగుతుంది. తల్లి తండ్రులకు ఆర్టిక భారం అవుతుంది ఈ విషయాన్ని గతంలో మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తమరి దృష్టికి తీసుకురడం



జరిగినది, అని కలెక్టర్ కి విన్నవించడం జరిగినది, విధ్యార్తులకు న్యాయం జరిగే వరకు బిజెపి పార్టీ విధ్యార్తులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమం లో బిజెపి గర్మిల్ల జోన్ మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ కుమార్, ప్రధాన కార్యధర్శి మేరడికొండ శ్రీనివాస్ జయరాం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, రెడ్డిమల్ల అశోక్, పూదారి రామ్ చందర్, కుర్రె చక్రవర్తి, బూర్ల చిరంజీవి, కొండ వెంకటేష్, ఆడెపు కుమారస్వామి, రవీందర్, పొనవేని సదయ్య, కట్కూరి తిరుపతి తదితరులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు



**శ్రీరాంపూర్ 28 సూర్యా మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ఆర్కే 8 డిస్పెన్సరీలో వృత్తి శిక్షణా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదానం చేసిన 20 ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని,



సింగరేణి సంస్థ యువ కిరణాలతో కళకళలాడుతుందని, ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక అభినందనలు. సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్థులకు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు, కాన్సర్ వ్యాధిగ్రస్థులకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వహాస్పిటల్ లోని నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. కంపెనీ ఉత్పత్తితో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలను అభినందించారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలో వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్గా పనిచేసి ఈ నెల 30వ తేదీన పదవి విరమణ పొందుతున్న కల్లూరి వెంకట రామారావుని ఘనంగా సన్మానిస్తూ, కల్లూరి వెంకట రామారావు శ్రీరాంపూర్ ఏరియాలో 51 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, సుమారు 1350 మంది ఉద్యోగులచే రక్తదానం చేపించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారని గుర్తు చేశారు. అలాగే పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాల తో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎం వి టీ సీ ఎస్ ఓ ఎం కల్లూరి వెంకట రామారావు, డివై సి.ఎం.ఓ డాక్టర్ పి. రమేష్ బాబు, ఎం వి టి సి. జే ఎం ఓ రాజ్ కుమార్, ఆర్కే 8 డిస్పెన్సరీ పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, సుంచు శంకర్ వర్మ, బ్లడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలో ఆత్మహత్యకు పాల్పడ్డ తుమ్మిడ రాజశేఖర్ తల్లికి లక్ష రూపాయల చెక్కును అందించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. పెంచికల్పేట్ మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ఉసిగొల్పిన వ్యక్తిని ఇదివరకే పోలీసులు రిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు శనివారం మృతుని స్వగ్రామ మైన అగరగూడలో మృతుని తల్లి తుమ్మిడ లక్ష్మిని పరామర్శించి లక్ష రూపాయల చెక్కును అందించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చడం సరికాదని హితవు పలికారు. అలాగే పారాక్విట్ అనే గడ్డి మందు విరివిగా దుకాణాల్లో దొరుకుతుందని, ఆ గడ్డి మందు తాగితే నూటికి నూరు శాతం మంది చనిపోతున్నారనే విషయాన్ని అసెంబ్లీలో తాను ప్రస్తావించానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ గడ్డి మందును బ్యాన్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్ , ఘనపురం నగేష్, బోయిరే నాన్నయ్య, పల్లెం పురుషోత్తం, కుకిడే వెంకన్న, పాలె సంతోష్, పాగిడి అనంత రావు, కాంతా రావు, సిరిపురం భీమయ్య, వగాడి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన

## జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన

**కాగజ్నగర్ ,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్‌నగర్ మండలంలోని జీడిచేను గ్రామం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాల లోని 55 మంది విద్యార్థులకు శనివారం నాడు




సిర్పూర్ పేపర్ మిల్లుకు చెందిన డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో పిల్లలకు సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల ఎండాకాలం పోయి వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా వచ్చే రోగాలు, దోమల వల్ల కలిగే నష్టాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మెలకువలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎం సీనియర్ కాంపౌండర్ తన్నీరు విజయ్ కుమార్, సి ఎస్ ఆర్ టీం కు చెందిన శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ, టీచర్ లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## లా సెట్‌లో రాష్ట్ర మొదటి సాధించిన రుతిక

**నేరడిగొండ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్:** బోథ్ మండలానికి చెందిన రాజశేఖర్ కూతురు రుతిక మొన్న వేలు వడిన రాష్ట్ర స్థాయి లాసెట్ ఫలితలలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు



సాధించి బోథ్ ప్రాంతానికి పేరు నిలబెట్టిందని అధ్యాపకు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. బూత్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. లా సెట్ లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి బోథ్ ప్రాంతానికి పేరు తెచ్చిందని బలరాం జాదవ్ ప్రశంసించారు. అలాగే కళాశాల విద్యార్థులు కష్టపడి చదివి ఎంసెట్ మరియు నీట్ పరీక్షలలో ఉత్తీర్ణ లై ఉన్నత స్థాయి మీలో ఎదగాలని అన్నారు. అలాగే రుతిక ను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి తే తొందర కూడా విజయం సాధిస్తారని కళాశాల విద్యార్థులుఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు కూడా మంచి పేరు వస్తుందని అందరూ కూడా కష్టపడి చదివి ఎదగాలని ఆయన కళాశాల విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో రమణ గౌడ్, అల్లం సాయి, అనిల్, మరియు అధ్యాపకులు ప్రజలు తదితరులు ఉన్నారు.

### బోథ్ ఇచ్చోడ లో సిఎంఆర్ఎఫ్

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణ

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జూన్ 28 సూర్య మేజర్ న్యూస్:** బోథ్ మండలనికి చెందిన నారాయణ శెట్టి సరిత కు 60000 వేలు, బజార్ హత్నరర్ మండల కేంద్రానికి చెందిన గద్దె నారాయణకు 20500 చెక్కులను పంపిణీ చేశారు. ఇచ్చోడ మండల కేంద్రంలో




కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలోకిందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. కళ్యాణ లక్ష్మి తో పాటు ఆడపడుచులకు తులం బంగారం ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయా గ్రామాలకు చెందిన వారికి ఒక్కొక్కరికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రకారమే ఒక లక్ష ఒక 100 116 చొప్పున 70 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూపాయలు 70 08120 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆయా మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నియంత్రణ లేకుండా ప్రైవేట్ పాఠశాలలు దోపిడి. - ఖానాపూర్ బిఆర్ఎస్వీ నాయకులు

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వాణిజ్యంగా మలచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని



ఖానాపూర్ బిఆర్ఎస్వి నాయకులు పేర్కొన్నారు. శనివారం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలను సందర్శించి పుస్తకాల, యూనిఫార్మ్ ల ధరల పెంపుపై యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన వేళ, పుస్తకాలు, యూనిఫారమ్స్, బ్యాగులు, స్టేషనరీ వంటి అవసరమైన వస్తువులను పాఠశాల యాజమాన్యాలు తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయి అని అన్నారు. మార్కెట్ ధర కన్నా రెట్టింపు ధరలకు ఇవి అమ్ముతూ తల్లిదండ్రులను నేరుగా దోచుకుంటున్నారు అని, దీనిపై విద్యాశాఖ అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఈ దుస్థితి మరింత తీవ్రమవుతోంది అని మండి పడ్డారు . సత్వరమే విద్య శాఖ అధికారులు ప్రవేటు పాఠశాలలను సందర్శించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో బిఆర్ఎస్వి నాయకులు సుద్దాల మహిపాల్, అజయ్, చుక్కల నరేష్, సాయి కృష్ణ, అమంద రగు రాము, సాయి,పాముల రాజు , తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ జిల్లా లో కొనసాగించాలి-బీజేపీ మండల కమిటీ

**మంచిర్యాల టౌన్, జూన్ 29,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాకు కేటాయించిన జ్యోతి రావు ఫూలే బీ.సీ. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది.దానిని మంచిర్యాల జిల్లాలోనే కొనసాగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి శనివారం బిజేపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిల్ల మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ అద్విర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2023 - 24 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట వ్యాప్తంగా 33 నూతన బి. సి. డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు అన్నారు.దాంట్లో భాగంగా మన జిల్లా మంచిర్యాలకు ఒక రెసిడెన్షియల్ బి.సి.డిగ్రీ కాలేజ్ ని 2023-24 సంవత్సరం"అకాడమిక్లో కేటాయించడం జరిగింది అన్నారు.దాన్ని గత రెండు సవంత్సరాలు గా నిర్మల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.దీంతో మంచిర్యాల బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు రెసిడెన్షియల్ డిగ్రీ విద్య అందని ద్రాక్షలా మారింది అన్నారు.కొందరు మంచిర్యాల జిల్లాకు చెందిన విద్యార్థులు వేయప్రాయాసాలకు ఓర్చి 150 కిలోమీటర్ల దూరంకి వెళ్లి అనేక ఇబ్బందులకు గురియావుతున్నారు.బిసి విద్యార్థులు కు తీవ్రమైన అన్యాయం నష్టం జరుగుతుంది వాపోయారు.తల్లి తండ్రులకు ఆర్టిక భారం అవుతుంది అన్నారు.ఈ విషయాన్ని గతంలో మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జిల్లా కలెక్టర్ దృస్టికి తీసుకురడం జరిగింది అన్నారు.విధ్యార్తులకు న్యాయం జరిగే వరకు బిజేపి పార్టీ విద్యార్థులు కు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజేపి గర్మిల్ల జోన్ మండల అధ్యక్షులు అమిరిశెట్టి రాజ కుమార్,ప్రధాన కార్యధర్శి మేరడికొండ శ్రీనివాస్ జయరాం,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి,రెడ్డి మల్ల అశోక్,పూదారి రామ్ చందర్,కుర్రె చక్రవర్తి,బూర్ల చిరంజీవి,కొండ వెంకటేష్,ఆడెపు కుమారస్వామి,రవీందర్,పొనవేని సదయ్య, కట్కూరి తిరుపతి,తదితరు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శివాజీ చౌక్ నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని, ప్రతి ఒక్కరు వీటి నిర్మూలనకు సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఎవరైనా 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు



సమాచారం ఇవ్వాలని కోరారు. గత వారం రోజులుగా “నషా ముక్త భారత్” కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అందరి సూచనలు, సహకారాలు స్వాగతిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా బాధితులకు వైద్యసహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల స్థాయిలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువకుల భవిష్యత్తును ఇవి నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రజల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం కలిగించే ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకంగా రూపొందించిన పాటల ద్వారా మాదకద్రవ్యాల హానిని చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి. రామారావు, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డిఆర్డిఓ నాగవర్ధన్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిడిపివోలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, ఐకెపి మహిళలు, విద్యార్థులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఓకేఆర్ ఫౌండేషన్

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణం శాంతినగర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి లక్ష్మీ , కూతురు లలితలు ఇద్దరు నివాసం ఉండే వారు . వారు ఇద్దరు వికలాంగులు కావడంతో ఎటువంటి పని చేయడానికి వారి ఆరోగ్యం సహకరించపోవడంతో నిస్సహాయులుగా ఉంటున్నారు. వారు సాయం కోసం ఓకేఆర్ ఫౌండేషన్ ను సంప్రదించగా, వారి పరిస్థితి చూసి చలించి స్పందించిన ఓకేఆర్ ఫౌండేషన్ ఒడ్డేపల్లి కృష్ణంరాజు వారికి 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించి, వారి కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసా ఇచ్చరు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు ఓకేఆర్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీతక్కపై చేస్తున్న దుష్ప్రచారాన్ని వెంటనే ఆపేయ్యాలి

### - ఆదివాసీ హక్కుల పోరాటాసమితి

**మావల, జూన్ 28,సూర్య మేజర్ న్యూస్**

మావల మండలం కొమురం భీమ్ కాలనీలో గోడం గణేష్ మాట్లాడుతూ ఒక అడవి బిడ్డ ఆదివాసి మహిళా అంచులంచెలుగా ఎదుగుతూ మంత్రి అయినందుకే ఓర్వలేని కొంత మంది అగ్రవర్ణా రాజకీయ పార్టీల నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసీ మహిళా అని చూడ కుండా మంత్రి వర్యులు సీతక్క స్థాయిని దిగా జారుస్తూ నిందలు వేస్తూ కించ పరుస్తూ అసభ్య పాదాజాలంతో దూషిస్తూ పైచచిక ఆనందం పొందుతూన్నారు దీనిని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున మరియు ఆదివాసీల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం సీతక్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని వర్గాల ప్రజలతో కలిసి పనిచేస్తు అభివృధికి కృషి చేస్తున్న సందర్భంగా అది చూసి ఓర్వలేని అగ్రవర్ణాల రాజకీయ పార్టీల నాయకులు పెట్టు బడిదారులు రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు కలిసి సీతక్క పై చేస్తున్న దుష్ప్రచారాన్ని వెంటనే ఆపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటి పంపు తరపున డిమాండ్ చేస్తున్నాం లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించనారు ఇట్టి కార్యక్రమంలోగోడం గణేశ్ తుడందేబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు పేందుర్ దాదిరావు జిల్లా అధ్యక్షులు వేట్టి మనోజ్ ,జీల్లా ప్రదాన కార్యదర్శి గోడం రేణుకా ,ఆదివాసీ మహిళా సంఘూంజిల్లా అధ్యక్షురాలు సలాం వరుణ్ ,ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## కాలువకు మరమ్మతులు చేపట్టాలి

**కడెం, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ సదర్మాట్ కాలువ గోడ కూలీ రెండు



నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అధికారులు, నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, లింగాపూర్ రైతులు అన్నారు. కాలువ కూలిన ప్రదేశాన్ని , చూపెట్టి మాట్లాడుతూ, వర్షాకాలం మొదలై వర్షాలు పడుతున్న సమయం ఇది అని, ఇంకొన్ని రోజులలో సదర్మాట్ కాలువ నీళ్లు వచ్చే అవకాశం ఉంది కావున, కాలువ మరమ్మత్తులు చేపట్టకపోతే కాలువ తెగి 15 గ్రామాల ప్రజల పంటలకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున, అధికారులు వెంటనే కాలువ మరమ్మత్తులు చేపట్టి, 15 గ్రామాల ప్రజల రైతుల పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారూ. ఇందులో పలువురు పాల్గొన్నారు.

## వానరులను ఊరి చివరకు తరిమిన గ్రామస్తులు

**కడెం ,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని పలు గ్రామాలలో కోతులు తిష్ట వేయడంతో గ్రామలలోని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోజురోజుకు వాటి బెడద పెరుగుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.అయితే కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రజలపై కోతులు దాడులు చేస్తున్నాయి. ప్రజలు కోతుల తిప్పలు తప్పించుకోవడం కొరకు ఊరంతా ఒక్కటై విధి విధికి తిరుగుతూ కోతులను గ్రామం నుండి ఊరి చివరకు వెళ్ళ గొట్టారు. గ్రామ అటవీ ప్రాంతంలో పండ్ల తోటలు లేకపోవడంతో కోతులు గ్రామాలు, రోడ్లపై తిష్ట వేస్తున్నాయి అని ప్రజలు అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా గ్రామ శివారు ప్రాంతాలు, అడవుల్లో జామ, సపోటా, మామిడి, రాగి, బత్తాయి, జీడి, చింత, గంగా నేరడి పండ్ల, చెట్లను పెంచితే కోతుల బాధ తప్పుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

**ఆదిలాబాద్ , సూర్య మేజర్ న్యూస్** : తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో మూడు నెలలు పొడిగించడం జరిగిందనీ ఈ మేరకు శనివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదిలాబాద్ డి పి ఆర్ ఓ తిరుమల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల (జూన్ )30,2025 వరకు అక్రెడిటేషన్ కార్డ్స్ గడువు ముగియనుంది.ఈ సందర్భంగా మరో మూడు నెలలు జులై 1,2025 నుండి సెప్టెంబర్ 31,2025 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగించడం జరిగినదని తెలియజేశారు.అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయ మిత్రులు ఈ నెల 30 వ తేదిన తమ అక్రిడిటేషన్ కార్డ్స్ పై స్టిక్కర్స్ వేసుకోవాలని కోరారు.

## ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, జూన్28, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల లక్షెట్టిపేట్ కళాశాలలో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. "ప్లాస్టిక్ ఫ్రీ స్కూల్" అనే అంశంపై శనివారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయన్నారు.




కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. అనంతరం సైన్స్ టీచర్స్, లెక్చరర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, విద్యార్థినులకు ప్లాస్టిక్ వాడకాన్నిఎలా నిషేధించాలో.. దానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటివి వాడాలో.. అనే విషయాలపై అవగాహన కల్పించడం కొరకు విద్యార్థినులు చక్కని నాటిక, చర్చా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. అనంతరం విద్యార్థినులందరూ సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థినులందరూ చక్కటి నినాదాలతో స్థానిక ప్రజానీకానికి అవగాహన కలిగించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడతామని, అలాగే ప్లాస్టిక్ నిషేధించి భూమాతను కాపాడతామని ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే. రమా కళ్యాణి, వైస్ ప్రిన్సిపల్ వి. గీతాంజలి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కే. శిరీష, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సామాజిక పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు కృషి చేయాలి

**రామకృష్ణాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**
సామాజిక పేదరిక నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్వకేట్



రాజలింగు మోతే అన్నారు. శనివారం అంతర్జాతీయ పేదల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆయన మాట్లాడారు. తరాలు మారినా.. ప్రభుత్వాలు మారినా విద్య, ఆరోగ్యం, సామాజిక బంధాలు, రాజకీయ శక్తి వంటి సామాజిక అంశాలలో పేదలు వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. ప్రాథమిక అవసరాలైన ఆహారం, వైద్యం,పరిశుభ్రమైన నీరు పేదలకు అందడం లేదన్నారు. ఈ పేదరికం వల్ల వ్యక్తులు సామాజిక రాజకీయ ప్రక్రియలలో పాల్గొనకుండా నిరోధిస్తుందన్నారు. ఇది వారి స్వంత జీవితాలపై నియంత్రణ కోల్పోయేలా చేస్తుందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించేలా ప్రభుత్వాలు తగు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

### కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

**– ఆడె గజేందర్**

**నేరడిగొండ సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడె గజేందర్ ముఖ్యమంత్రి సహాయ



నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇచ్చోడు మండలానికి మండల చెందిన సురకంటి శ్రీజకు 60000లు బోథ్ మండలములోని సాయి నగర్ చెందిన సోనోబాయికి రూ.55000 లు మంజూరు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, బోథ్ మాజీ మండల అధ్యక్షులు కురిమె మహేందర్, యువజన నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, గుడాల శేఖర్, రమేష్ యాదవ్, సింగారపు స్వామి, గజ్జల అశోక్ యువ నాయకులు ఎండి సద్దాం తదితరులు ఉన్నారు

# కార్మిక చట్టాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ జులై 9 న సమ్మె

**-దేశవ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయండి**

**-ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ**

**మందమర్రి, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**
కార్మిక చట్టాలను రద్దు చేయడాన్నీ నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ లు పిలుపునిచ్చారు. ఏరియా స్టోర్స్ లో శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్లో ఆయన కార్మికులను ద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై ఉక్కు పాదం మోపుతుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉండాలని వారు కోరారు. సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైన అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కార్మిక కాలనీలలో నీటి ఇబ్బందులు తెచ్చేందుకు ఏరియాలో నూతనంగా రెండు పిల్లలకు వెల్లిన ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా రానున్న 20 ఏళ్ల వరకు నీటి సమస్యలు ఉండవని వారు స్పష్టం చేశారు. కార్మికుల సౌకర్యార్థం సింగరేణి పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని కార్మిక వాడల్లో



అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇంకా కొన్ని కాలనీలలో డ్రైనేజీ పనులు పెండింగ్లో ఉన్నాయని త్వరలోనే పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్ట్రక్చర్ సమావేశంలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో వెంటనే అమలు చేసేలా యజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని అన్నారు. కార్మికుల సొంతింటి కళ, పేర్క్ పై ఆదాయం పన్ను మాఫీ చేసేలా కృషి చేస్తున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ ని కలిసి చర్చించడం జరిగిందని మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. విజిలెన్స్ పేరిట పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను త్వరలోనే పరిష్కరించి వారికి ఉద్యోగాలు ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్టోర్స్ కు చెందిన పలువురు కార్మికులు యూనియన్ లో స్వచ్ఛందంగా చేరగా వారికి కండువా కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, నాయకులు పి బాణయ్య, సివి రమణ, టీ తిరుపతి, ఎం వెంకటేశ్వర్లు, ఈ రాజేశ్వరరావు, ఎస్ ప్రభాకర్, ఫిట్ సెక్రటరీలు గాండ్ల సంపత్, మర్రి కుమార్, కలువల శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలి

**సారంగాపూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:**
రైతులకు నాణ్యమైన ఆయిల్ ఫామ్ మొక్కలను అందించాలని జిల్లా



ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి రమణ అన్నారు.మండలంలోని బీరవెల్లి గ్రామంలో ఫ్రీ యూనిక్ కంపెనీ ఆయిల్ ఫామ్ నర్సరీని శనివారం రోజు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలను చేపట్టి చీడపీడలను నర్సరీ లోనే నివారించి రైతులకు నాణ్యమైన మొక్కలను మాత్రమే సరఫరా చేయాలని,మొక్కల సరఫరా విషయంలో ఎలాంటి అజాగ్రత్త వహించకుండా ఉండాలని ఆయన కోరారు.ఆయన వెంట నిర్మల్ డివిజన్ ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి సాదుల మౌనిక, నర్సరీ ఇంచార్జ్ శంకర్ తదితరులు ఉన్నారు.

### తవక్కల్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు

## సెమ్స్ ఒలంపేడ్ లో జాతీయస్థాయి ర్యాంకులు

**రామకృష్ణాపూర్, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**
గత విద్యా సంవత్సరం జాతీయస్థాయి లో నిర్వహించిన సెమ్స్ ఒలంపేడ్ టాలెంట్ టెస్టులో మంచిర్యాల జిల్లాలోని తవక్కల్ విద్యా సంస్థల్లో చదువుతున్న పలువురు విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు వచ్చాయని తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియచేశారు. మందమర్రిలోని తవక్కల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న టీ. తన్విశ్రీ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్, రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో 9వ చదువుతున్న అబూ హురైరా జాతీయస్థాయి లో 3వ ర్యాంక్,4వ తరగతి చదువుతున్న ఎన్. వీధిషా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్, 5వ తరగతి చదువుతున్న ఏ. సాయి సృజన్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారని తెలియచేశారు. ఈ ర్యాంక్లు సాధించిన విద్యార్థులను, వారి




తల్లిదండ్రులను శనివారం హైదరబాద్ లోని బాగ్ లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ క్రీడా కారుడైన తెలంగాణ రాష్ట్ర మొదటి అర్జున అవార్డ్ గ్రహీత శ్రీ అనూప్ కుమార్ యామ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం , గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం, నగదు పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రతి సంవత్సరము ఇలాంటి అద్భుతమైన ర్యాంకులు సాధిస్తున్నారని తెలియచేశారు.

### ఎం జె పి బాలుర డిగ్రీ కళాశాలలో

## స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**లక్షెట్టిపేట, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**
మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (బాలురు) మంచిర్యాల 2025- 2026 విద్యా సంవత్సరానికి మంచిర్యాలలో గల మహాత్మ జ్యోతిబాపూలే (బాలుర) గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్



అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎం జె పి గురుకులాల సమన్వయకర్త సేరు శ్రీధర్, ప్రిన్సిపల్ డాక్టర్ బట్టు విజయకుమార్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హత పొందిన విద్యార్థులు జూన్ 27 నుంచి 30 వ తేదీ వరకు లక్షెట్టిపేట లోని మహాత్మా జ్యోతి బాపూలే కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివిధ కోర్సులలో ఉన్న ఖాళీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచిత భోజనం వసతితో పాటు యూనిఫామ్, టెక్స్ట్ బుక్, నోట్ పుస్తకాలు, షూస్, ట్రాక్ షూట్, బెడ్ షీట్స్ అందజేస్తామని తెలిపారు. మరింత సమాచారం కోసం, 9603705803, 9505520097 నెంబర్ల కు సంప్రదించాలన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ ప్రాంతంలో జాతీయ రహదారి నుండి మున్నూరుకాపు మిత్ర మండలి వరకు రూ. 30 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. అనంతరం విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు





మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### -సంఘటితంగా ముందుకు వెళ్లి.. అభివృద్ధికి పాటుపడండి

### -ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని బిజెపి సభా పక్ష నేత నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన నిర్మల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ



స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. సమాజంలో పాత్రికేయుల వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణస్వీకారం చేయించి కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. సంఘటితంగా ముందుకు వెళ్లాలి : మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాత్రికేయులంతా సంఘటితంగా ముందుకు వెళ్లాలని మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పాత్రికేయల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై కార్యవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. పాత్రికేయులంతా ఒక్కతాటికి చేరడం శుభ పరిణామమని అన్నారు. ప్రభుత్వ సహకారం అందిస్తాం : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు ప్రభుత్వపరంగా పాత్రికేయులకు అందే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు.

### నూతన కార్యవర్గాన్ని సన్మానించిన పలువురు

నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాసం శ్రీధర్ , ప్రధాన కార్యదర్శి బాస లక్ష్మీనారాయణ తో పాటు కార్యవర్గ సభ్యులందరినీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమందు



అలీ, పెన్షనర్ సంఘ జాతీయ నేత ఎంసీ లింగన్న, సభ్యులు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ సీనియర్ వైద్యులు చక్రధారి, రమేష్ రెడ్డి ఉపాధ్యాయ సంఘం నేతలు, వివిధ కుల సంఘ సభ్యులు పలువురు ఘనంగా సన్మానించారు.

### కాగజ్‌నగర్ లో పోలీసుల కార్డెన్ సెర్చ్

## పలు వాహనాలు స్వాధీనం

**కాగజ్ నగర్,జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సంఘం బస్తి, సుభాష్‌కాలనీ, తైబానగర్, అశోక్‌కాలనీ ,రైల్వే స్టేషన్ ఏరియాలలో శనివారం ఎగిలివారంగా పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలను మహారాష్ట్రకు చెందిన దేశి దారు బాటిల్లను స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రామానుజం మాట్లాడుతూ మీ, మీ ఏరియాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వార్డు ప్రజలకు డి.ఎస్.పి సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, పట్టణ సీఐ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు సుధాకర్, సురేష్, సందీప్, సాగర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# కదలని బొమ్మకు కవితలు చెప్పినా దండగే

### - తీహార్ జైల్లో చిప్ప కూడు తిన్నా ఇంకా జ్ఞానం రాలేదా

### - టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే కేసీఆర్, రేవంత్ రెడ్డి

### - చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా ?

### - కవిత వ్యాఖ్యలపై టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ ఆగ్రహం

**మందమర్రి, జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

పరిపాలనాదక్షుడిగా భారత దేశంలో పేరు గాంచిన ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి సంజయ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ కవిత వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జల స్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాల్సి ఉండగా ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లుగా బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతో పాటు న్యాయస్థానాలు ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని విమర్శించారు. "కదలని బొమ్మకు కవితలు చెప్పినా.. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూడీ అవుతుందని స్టాన్స్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని ఆయన కోరారు. అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు చెప్పుకుంటున్నారని బక్కని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకుమించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మెదలుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కట్టబోయే ఆసుపత్రులకు ఈ ఆసుపత్రి దిక్సూచి అవుతుంది

### - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్:**

భవిష్యత్ లో కట్టబోయే ఆసుపత్రులకు ఈ ఆసుపత్రి దిక్సూచి అవుతుందని, విద్యా, వైద్యం విషయంలో ఎప్పటికీ వెనుకడుగు వేయబోమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జూలై 3వ తేదీన ప్రారంభిస్తాం అనుకున్న ఆసుపత్రి అనివార్య కారణాల వల్లన జూలై 10వ లేదా 12వ తేదీన ప్రారంభిస్తామని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి కాస్త ఆలస్యమైన అన్ని హంగులతో అంగరంగ వైభవంగా ప్రారంభం ఉంటుందని, అంతే కాకుండా ఈ ఆసుపత్రి తర్వాత కట్టబోయే ఆసుపత్రులకు దిక్సూచి



అవుతుందని హితవుపలికారు. ప్రైవేట్ ఆసుపత్రులకంటే మెరుగైన వసతులతో మెరుగైన వైద్యాన్ని అందించబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి జేబు గుళ్ళ చేసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో దిలీప్ కుమార్, డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ కోటేశ్వర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్ సురేష్, ఆసుపత్రి సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

**నిర్మల్ జూన్ 28, సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పేర్కొన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ లో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యకరముగా భూమిపై మనుగడ సాగించాలంటే ప్రతీ ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాల్సిందేనని పేర్కొన్నారు. ఇందులో గోవిందరెడ్డి, రోడ్డ మారుతి తదితరులు ఉన్నారు.

